# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కన్నీళ్లే



షాద్‌నగర్ : ఇంద్రానగర్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్

- మోసపూరిత మాటలను నమ్మితే గోస తప్పదు
- ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, కాలె యాదయ్య
- ఆయా నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

షాద్‌నగర్, నవంబర్13 :కాంగ్రెస్ పాలనలో మనకు జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మితే గోస పడక తప్పదని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం, సోమవారాల్లో చౌదరిగూడ మండలంలోని రావిర్యాల, కాస్లాబాద్, పీర్జాపూర్, ఇంద్రానగర్, గుర్రంపల్లి, గాలిగూడ, ధర్మ్యా తండా, చేగిరెడ్డి ఘనపూర్, వీరన్నపేట, పెద్ద ఎల్కిచర్ల, తూంపల్లి, పద్మారం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు ఎలా ఉండేవో మనందరికి తెలుసని, కనీసం తాగడానికి మంచి నీళ్లు కూడా దొరకని దుర్భర స్థితిలో పల్లెలు ఉండేవని అన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు ఉన్నాయా ? అనే విషయాన్ని గమనించాలని, ఏనాడైన పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకుందా ? అని ప్రశ్నించారు. కేవలం మతాల పేరుతో, కులాల పేరుతో రాజకీయాలు చేసి, స్కామ్‌లు చేసి ప్రజాధనాన్ని లూటీచేసి రాష్ట్రాన్ని దోచుకున్నారే తప్పా , మన కోసం ఆలోచించారా ? అనే విషయాన్ని ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. బతుకమ్మలతో గ్రామీణ మహిళలు స్వాగతం పలుకుతూ బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, బంగారు రాములు , ఆఫీజ్, కృష్ణ, రాంబాల్‌నాయక్, మంగులాల్‌నాయక్, బాబురావు, నర్సింగరావు, ముస్తాఫా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**జోరందుకున్న ఎన్నికల ప్రచారం**

కేశంపేట : ఎన్నికల గడువు దగ్గరపడుతుండటంతో గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. కేశంపేట మండలంలోని 29 గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మూడోసారి అధికారంలోకి వస్తే జరుగబోయే కొత్త ఫథకాలు, నిరుపేదలకు జరిగే లాభాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ ప్రచారంలో సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**షాబాద్** : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోనమోని రమేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నక్క అవినాశ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, సింగప్పగూడెం నర్సింహులు, కృష్ణ, గోపాల్, అంజిరెడ్డి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌రూరల్** : ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ప్రతి గ్రామం గులాబీమయంగా మారడంతో నాయకులు మరింత జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోని హాజిపల్లి,లింగారెడ్డిగూడ గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు మౌనిక, మాధవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ ఫథకాలు అందని గడపలేదన్నారు. అంజన్నను మరోసారి గెలిపిస్తే మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

**చేవెళ్లటౌన్** : కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఓటర్లను అభ్యర్థించినట్లు మల్లారెడ్డి గూడ సర్పంచ్ మహాన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, శేరి పెంటారెడ్డి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధిక, నాయకులు మాధవ రెడ్డి, శ్రీకాంత్, మల్లేశ్, మహేందర్, రాంచంద్రయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, దర్శన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్** : బీఆర్ఎస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణతో ప్రతిపక్ష పార్టీలకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తోలుకట్టా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు జయవంత్,బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవూఫ్, మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, తోలుకట్టా సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్, మాజీ సర్పంచ్ శ్రీహరియాదవ్, కో ఆప్షన్ సభ్యుడు బిలాల్, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**కొత్తూరు** : అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్ మాదారం నర్సింహాగౌడ్, బీర్‌ఆర్ఎస్ నాయకుడు శ్రీనివాసులు, శివకుమార్, గోవిందర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.



షాబాద్ : కుమ్మరిగూడలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న రమేశ్‌యాదవ్ తదితరులు

## మరోసారి అవకాశమివ్వండి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



కమ్మెట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, నవంబర్ 13 : తనకు సేవ చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఈర్లపల్లి, ఎన్కేపల్లి, గొల్లగూడ, కమ్మెట, చన్‌వెళ్లి, ఇక్కారెడ్డిగూడలో ఇంటింటికీ తిరుగుతూ చేసిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మితే మోసపోయి గోస పడుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జు రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, సర్పంచ్‌లు శేరి స్వర్ణలత, సులోచన, విజయలక్ష్మి, శివారెడ్డి, సురేందర్, గాయత్రి, భీమయ్య, లావణ్య, మాణిక్యరెడ్డి, జహంగీర్ , పద్మ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం**

శంకర్‌పల్లి : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపూర్ గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉమ్మడి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కేసీఆర్ సీఎం అయిన తర్వాత గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే చేవెళ్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, యూత్ విభాగం మున్సిపల్ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మమ్మ, నాయకులు గోపాల్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్



కొత్తూరు తండాలో బీర్ఎఆస్‌లో
చేరిన వారితో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్

కొత్తూరు, నవంబర్ 13: బీఆర్ఎస్‌లో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ సమక్షంలో సోమవారం కొత్తూరు తండా, గూడూరు, మల్లాపూర్ తండా, వైఎం తండాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో కొత్తూరు తండాలో యువత, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో గూడూరు, మల్లాపూర్,వైఎం తండాలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్, సదానందంగౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాసులు, మాదారం మాదారం నర్సింహాగౌడ్, రవినాయక్ తదితరలు పల్గొన్నారు.



మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి
సమక్షంలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సమక్షంలో..**

ఆదివారం జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు శివచారి ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు భార్టీ మెజార్టీ ఇస్తామని స్పష్టం చేశారు.

## నాలుగు నామినేషన్ల తిరస్కరణ

షాబాద్, నవంబర్ 13: చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన చేపట్టినట్లు చేవెళ్ల ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల ప్రధాన పరిశీలకులు ఐఏఎస్ శిల్పాశర్మ ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. మొత్తం 19 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు దాఖలు చేయగా, ఇందులో నాలుగు నామినేషన్లను తిరస్కరించినట్లు చెప్పారు.



శంకర్‌పల్లి : బుల్కాపూర్‌లో ప్రచార
కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు



కేశంపేట : నిర్దవెల్లిలో అంజయ్యయాదవ్ మద్దతుగా ఇంటింటి
ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు